TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | సోమవారం మే 18, 2026 | సంపుటి : 01 సంచిక : 109 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ



దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. పేజి 2లో ▶

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి పెరిగింది. పేజి 2లో ▶



## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేజి 2లో ▶

# రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

### రుణమాఫీ, సాగునీటి విడుదల, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు

- రైతు రుణమాఫీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- సాగునీటి విడుదలపై అధికారులకు కీలక ఆదేశాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- తేమ శాతం పేరుతో రైతులను వేధించొద్దని స్పష్టం
- గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే సిద్ధం చేయాలని సూచన
- రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు
- వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ అధికారులతో సీఎం సమావేశం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ అమలు పురోగతి, సాగునీటి విడుదల పరిస్థితి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. రుణమాఫీకి అర్హులైన ప్రతి రైతుకు పారదర్శకంగా లబ్ధి చేకూరేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు లేదా బ్యాంకింగ్ ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.


### ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టరాదని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.

2లో..

# రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

### ఇంధన పొదుపునకు దిల్లీ చర్యలు




మిగతాది 2లో

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

కేటీఆర్ ప్రత్యేక పోస్ట్



2లో

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. ‘లవ్‌యూ’ అని నోట్ రాసి..!



మిగతాది 2లో

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని




మిగతాది 2లో

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని కుటుంబంతో కలిసి దర్శించిన మంత్రి

- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరిక
- కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత మరింత పెరిగిందని వ్యాఖ్య
- ఫోరెన్సిక్ వ్యవస్థ బలోపేతంతో వేగంగా ఆధారాల సేకరణ
- నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయని మంత్రి వెల్లడి



కాణిపాకం: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత ఎంతో పెరిగింది. ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేయడంతో సంఘటన జరిగిన కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని తగిన ఆధారాలను సేకరిస్తున్నారు. ఫలితంగా నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయి. పోక్సో కేసుల్లో నిందితులకు మూడు నెలల్లోనే శిక్ష పడుతోంది. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. వైకాపా నాయకులు ఆరోపిస్తున్నట్లు ఎవరిపై కక్షపూరిత చర్యలకు పాల్పడటం లేదు. కూటమి ప్రభుత్వ హయాంలో కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

- కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేటీఆర్ డిమాండ్
- హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ‘నా బూత్- నా భవిష్యత్తు’ కార్యక్రమంలో వ్యాఖ్యలు
- బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం స్పందించలేదని ఆరోపణ
- కాంగ్రెస్, భాజపా కలిసి అన్యాయం చేయాలని చూశాయని విమర్శ
- బాలికకు న్యాయం కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీయేనని వ్యాఖ్య
- బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటంతోనే న్యాయం దిశగా చర్యలని పేర్కొన్న కేటీఆర్
- ‘బేటీ పడావో.. బేటీ బచావో’ నినాదాలతో మాత్రమే సరిపోదని విమర్శ



మిగతాది 2లో

# సంపాదకీయం

## మన పొదుపు DNA పోతోంది!

పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు.

ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళు దొరకని పరిస్థితికి చేరుకున్నాం.సూపర్ బజార్లకు వెళ్లిన వాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు.గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు.తెలంగాణలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడానికి హమాలీలు లభించడం లేదు. గతంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి హమాలీ పనులు చేసే వాళ్లు వచ్చేవారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి గొప్పగా చెబుతోంది. ఉపాధి లభించనప్పుడే కదా ఉపాధికి హామీ ఉండాలి? పని ఉన్నా చేయడానికి మనుషులే దొరకనప్పుడు ఉపాధికి హామీ ఏమిటి?ఒకప్పుడు ప్రపంచ దేశాల పరిణామాలతో సంబంధం లేకుండా తలెత్తుకొని జీవించిన దేశం మనది. ఒకవైపు అభివృద్ధి చెందామని చెబుతూనే మరో వైపు అంతులేని సంక్షేమ పథకాలు దేనికి? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది అవసరం?'గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు తమ వాహన శ్రేణుల సంఖ్యను తగ్గించుకున్నారు. పొదుపు వైపు ప్రజలను మళ్లించడానికి ఇటువంటి చర్యలు ఉపయోగపడవచ్చునుగానీ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించగలవా? దేశ స్వావలంబన ఎండమావిగానే మిగిలిపోతుందా? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించదు. భారతీయుల డీఎన్ఏలో పొదుపు అంతర్భాగంగా ఉండేది. పొదుపు చేసుకోవడంతోపాటు కష్టపడి పనిచేయడం భారతీయుల లక్షణం. ఈ రెండు లక్షణాలే మన బలం కూడా! ప్రపంచీకరణ పుణ్యమా అని ఇప్పుడు వీటికి మనం దూరమయ్యాం. కేంద్ర, రాష్ట్రాల పాలకులు పోటీ పడి మరీ ప్రజలను వినిమయతత్వంలోకి నెట్టారు. దీంతో అప్పుచేసి పప్పు కూడు తినడానికి ప్రజలు అలవాటుపడ్డారు. తోటి వాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకునేలా చేశారు. ఫలితంగా ఇప్పుడు మళ్లీ పొదుపు చేయండి మహాప్రభో అని ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. అప్పు చేయడాన్ని అవమానంగా భావించిన ప్రజలకు... అప్పు చేయడం నిత్యావసరంగా మార్చిన ఘనత రాజకీయ పార్టీలది కాదా? కన్స్యూమరిజంను ఫ్యాషన్‌గా మార్చింది ఎవరు?సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు, మితిమీరిన వినిమయతత్వంతో ప్రజలు అప్పులపాలు అవడానికి పాలకులు కారణం కాదా? కూలీనాలీ చేసుకునే వారి చేతిలో కూడా రెండేసి సెల్‌ఫోన్లు అవసరమా? ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? జీవన ప్రమాణాలు పెరగడమంటే అప్పు చేసి పప్పు కూడు తినడమా? నిజంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే సంక్షేమ పథకాల అవసరమేమిటి? ఉత్పాదక వ్యయం నుంచి అనుత్పాదక వ్యయంవైపు దేశంతో పాటు ప్రజలూ మళ్లడం వికాసం అవుతుందా? నిజంగా దేశం అభివృద్ధి చెంది ఉంటే మన రూపాయి విలువ నానాటికీ ఎందుకు పతనమవుతోంది? ఎగుమతులు పెంచుకోకుండా విచ్చలవిడిగా దిగుమతులను ప్రోత్సహించడం ఏమిటి? ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా రేపటి గురించి ఆలోచించకుండా అప్పులు చేయడం ఏమిటి? నిజమైన ధనవంతుడు ఎవరు అంటే అప్పులేని వాడని ఒకప్పుడు చెప్పుకొనేవారు. ఇప్పుడు ఎంత ఎక్కువ అప్పు చేస్తే అంత గొప్ప అన్న భావనను వ్యాపింపజేశారు. ప్రభుత్వాలు కూడా లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఏమిటో తెలియదు. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ ఏమిటి? బడా పారిశ్రామికవేత్తలు అప్పులు చేస్తూ ఎగవేస్తుండగా సామాన్య ప్రజలు మాత్రం అప్పుల నుంచి బయటపడేందుకు అప్పు మీద అప్పు చేసుకుంటూ పోతున్నారు. మన దేశానికి మానవ వనరులే అతి పెద్ద ఆస్తి అని గర్వంగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం. మన దేశానికి అసలైన ప్రమాదం పనులు చేయడానికి మనుషులు దొరకని పరిస్థితుల వల్ల ఏర్పడనుంది.

**పొదుపు... అదుపు**

ప్రధానమంత్రి చెబుతున్న పొదుపు విషయానికి వద్దాం! బంగారం కొనుగోళ్లు ఒకప్పుడు తక్కువగా ఉండేవి. మహిళలు పొదుపు చేయడం ద్వారా దాచుకున్న డబ్బుతో బంగారం కొనుక్కొనేవారు. కాసు బంగారం కొనాలన్నా ఒకటికి నాలుగుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు బంగారం కొనడానికి కూడా అప్పులు దొరుకుతున్నాయి. ఏమీ తోచకపోయినా నగల దుకాణానికి వెళుతున్నారు. బంగారం విషయంలోనే కాదు-- ఇంట్లో నిత్యావసరాల వినియోగంలోనూ దుబారా అధికం అయింది. సూపర్ బజార్లకు వెళ్లినవాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు. చమురు వాడకం విషయమే తీసుకుందాం! ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారు కదా? అయినా భద్రతను కుదించడం లేదు. ఇప్పుడు ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కాస్త అతి ప్రదర్శిస్తారు. ప్రధాని మోదీపై ప్రస్తుతం ఉన్న మోజు వల్ల కాబోలు ఆయన ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అతిగా స్పందిస్తే విమర్శలపాలు అవుతామన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారు. ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది.

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి..
## 'లవ్‌యూ' అని నోట్ రాసి..!

మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్ లోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన డజన్ల కొద్ది స్టీల్ ట్యాప్‌లు చోరీకి గురయ్యాయి. అయితే, దొంగతనానికి పాల్పడిన వారు నోట్ రాసిమరీ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. సుర్గుజా జిల్లాలోని అంబికాపుర్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. దొంగలు దాదాపు 73 ట్యాప్‌లు ఎత్తుకెళ్లారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇదే క్రమంలో చోరీ చేసిన వారు నేలపై ఉన్న దుమ్ము మీద 'లవ్ యూ' అని రాసి వెళ్లినట్లు వెల్లడించారు. డ్రగ్స్‌కు బానిసైన వారు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణ పాఠక్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో దొంగతనం జరగడం ఇది మూడోసారని తెలిపారు. దొంగలు నోట్ రాసిమరీ వెళ్లారంటే.. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమవుతోందన్నారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరును ఆయన పశ్నించారు. పార్టీ నేతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అంబికాపుర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని

మొదటిపేజీ తరువాయి

నరసరావుపేట: హైకోర్టు ఆదేశాలతో మాజీ మంత్రి, వైకాపా నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు.

తెదేపా నేత పిల్లి కోటి ఫిర్యాదుతో విడదల రజనీతో పాటు మరికొందరిపై చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో ఆమె పాస్‌పోర్ట్ అప్పగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఆదివారం డీఎస్పీ హనుమంతరావుకి తన పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేశారు.

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక సభ అయిన కరీంనగర్ సింహగర్జన సభకు 25 ఏళ్లు నిండాయి. ఈ మేరకు అప్పటి పేపర్ క్లిప్పింగ్‌లను ట్యాగ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 2001 మే 17న జరిగిన సింహగర్జన నుంచి ఇటీవలే పూర్తయిన రజతోత్సవ వేడుకల వరకు బీఆర్ఎస్ పార్టీ అదే జోష్‌లో ఉందని అన్నారు. కనుచూపు మేరల్లో అంతా అంధకారం, అన్నీ అపనమ్మకాలు, గత కాలపు గాయాలు.. ధనం బలం లేదు.. రాజకీయ బలగం లేదు. అయినా సింహగర్జన సభకి జనం పోటెత్తిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. తనను కన్నభూమి తెలంగాణ.. ఎందుకిలా గోస పడుతుందన్న ఆవేదన, మాతృభూమిపై గుండెల నిండా పొంగే తెలంగాణ ప్రేమ, రాష్ట్రాన్ని సాధించాలన్న నిండైన పట్టుదల, ప్రజలు అండగా ఉంటారన్న భరోసా.. ఈ నాలుగే ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను నడిపించిన నాలుగు రథ చక్రాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఖర్బూజా తిని ఐదుగురికి అస్వస్థత.. చికిత్స పొందుతూ 13 ఏళ్ల బాలుడి మృతి

రాయగడ పట్టణం: ఖర్బూజా తిని ఐదుగురు అస్వస్థతకు గురి కాగా, బాధితుల్లో ఓ బాలుడు



చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఒడిశాలోని కేంద్రపడ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు... పట్టముండేయి సమితి కుపుని గ్రామానికి చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులు ఖర్బూజా పండు తిన్నారు. ఆ తరువాత వారందరూ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో బాధితులను తొలుత కేంద్రపడ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన చికిత్స కోసం కటక్ ఎస్సీబీ ఆసుపత్రికి తరలించారు. వీరిలో స్వాధీన్ సేనాపతి(13) అనే బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఖర్బూజా తిన్నాకే ఇలా జరిగిందని బాధిత కుటుంబీకుడు మలాయ సేనాపతి ఆరోపించారు. దీనికి స్పష్టమైన కారణాలు ఇంకా తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పెద్దచింతకుంటలో భారీ చోరీ.. 30 తులాల బంగారం.. నగదు అపహరణ

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పెద్ద చింతకుంటలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. చింతకుంటకు చెందిన వలి ఇంటి వెనుక వైపు నుంచి ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులో ఉన్న సుమారు 30 తులాల బంగారం, ఒక కేజీ వెండి, లక్ష రూపాయల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇటీవలే వలి రెండవ కుమార్తెకు వివాహం జరిపించారు. కొద్దిరోజులకే పుట్టింటికి వచ్చిన కొత్త పెళ్లికూతురు బంగారం కూడా ఆ బీరువాలనే ఉందని, పెద్ద కుమార్తె బంగారం కూడా బీరువాలో పెట్టగా మొత్తం దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. పెద్ద కుమార్తె భర్తతో కలిసి సుమారు పది సంవత్సరాల నుండి పుట్టింట్లోనే కాపురం ఉంటుంది. కుటుంబంలోని అందరి బంగారాన్ని బీరువాలో పెట్టి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో దుండగులు బీరువాను పగలగొట్టి నగదు, బంగారం, వెండి చోరీ చేశారని బాధితులు వాపోయారు. పోలీసులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి పరిశీలించి విచారణ చేపట్టారు.

## రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**సాగునీటి విడుదలపై ఆదేశాలు**

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన నీరు అందేలా ప్రణాళిక రూపొందించాలని సాగునీటి శాఖ అధికారులకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల వద్ద నీటి నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

**రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి**

రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.
సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ బీఎల్ఏలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు."ఒక బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం మిన్నకుండిపోయింది. కాంగ్రెస్, భాజపా కలిసి బాలికకు అన్యాయం చేయాలని చూశాయి. కానీ, ఆమెకు న్యాయం జరగాలని నిలబడి పోరాడింది బీఆర్ఎస్ పార్టీయే. బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటం వల్లే బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చింది. రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో పరిస్థితులు మారిపోయాయి. ప్రధానమంత్రి మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారు. కేవలం నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదు. కేంద్రమంత్రి కుమారుడిపై లుక్‌ఔట్ నోటీసు ఇచ్చే పరిస్థితి వచ్చింది. బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయకపోతే విచారణ సరిగా జరగదు. తప్పు చేసిన వ్యక్తిని 9 రోజులు దాచిపెట్టింది, బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసింది కేంద్రమంత్రే. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారత దేశానికే అవమానకరం" అని కేటీఆర్ అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం డబ్బులిస్తున్నా.. రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదు. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వమే వారికి సమాధానం చెప్పాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి" అని కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు.

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంధన పొదుపునకు దిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు వారంలో రెండు రోజుల వర్క్-ఫ్రమ్-హోమ్ (ఔఖీఎ) విధానాన్ని అమలు చేయాలని, ఆఫీస్ సమయాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగులు కార్ పూలింగ్ పద్ధతిని అవలంబించాలని సూచించింది. ఇందుకు సంబంధించి దిల్లీ కార్మికశాఖ ఆదివారం అడ్వైజరీ జారీచేసింది.దేశ రాజధానిలో రోజువారీగా అధిక మొత్తంలో ఇంధన వినియోగానికి ఆఫీస్‌లకు రాకపోకలు సాగించడమే కారణమని దిల్లీ ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ ఇంటి నుంచే పని చేసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తాజా అడ్వైజరీలో పేర్కొంది. ఉద్యోగులు ప్రజా రవాణా వ్యవస్థలను, కార్ పూలింగ్ పద్ధతులను వినియోగించాలని సూచించింది. ఆన్‌లైన్‌లో సమావేశాలు నిర్వహించుకోవడం ద్వారా ప్రయాణ ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించింది.

ఆసుపత్రులతోపాటు ఇతర వైద్య, ఆరోగ్య సంస్థలు, విద్యుత్, నీరు, పారిశుద్ధ్యం, మున్సిపల్ తదితర సర్వీసులు ఈ అడ్వైజరీ పరిధిలో లేవని దిల్లీ కార్మికశాఖ తెలిపింది. మరోవైపు, 'మేరా భారత్, మేరా యోగ్‌దాన్' పేరుతో ఇటీవల ఓ కార్యక్రమాన్ని ప్రారంభించిన దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా.. ప్రైవేటు రంగం కూడా ఈ పొదుపు చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఇంధన పొదుపు ప్రాముఖ్యతపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని యాజమాన్యాలను కోరారు.

## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

త్వరలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రెవెన్యూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# దమ్మాయిగూడలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- 54 మంది మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ పట్టివేత
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : పోలీసులు
- కౌన్సిలింగ్ అనంతరం కోర్టులో హాజరు పరచిన ట్రాఫిక్ పోలీసులు


**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 17**

మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి ఐపీఎస్, ట్రాఫిక్ జోన్-1 డిసిపి శ్రీ రాహుల్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి దమ్మాయిగూడ ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 54 మంది డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.పట్టుబడిన వారందరికీ ట్రాఫిక్ అవగాహన కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం కోర్టులో హాజరుపరచి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయని అధికారులు




పేర్కొన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల వాహనం నడిపే వ్యక్తులతో పాటు అమాయక ప్రజల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారికి గరిష్టంగా ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ఎవరైనా మరణానికి కారణమైతే శిక్షార్హమైన నరహత్య కేసు నమోదు చేసి గరిష్టంగా పదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించిన తర్వాత స్వయంగా డ్రైవింగ్ చేయకుండా, తాగని వ్యక్తితో వాహనం నడిపించడం లేదా ఇతర ప్రయాణ మార్గాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి తమ




ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి రామలింగరాజు, మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ నరసింహ, గోపాలపురం ట్రాఫిక్ సిఐ రవికుమార్, జవహర్‌నగర్ ట్రాఫిక్ సిఐ శివశంకర్ మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఈనెల 20 వ తారీకు న మెడికల్ షాపులు దేశ వ్యాప్తంగా బంద్ ....

- మీకు కావలసిన మందులు ఒక రోజు ముందే ఏర్పాటు చేసుకోండి.

**మన మహతి న్యూస్ ప్రతినిధి(బి.వి.ఎస్. ఎన్.మూర్తి) పాల్వంచ:**

అఖిల భారత కెమిస్ట్స్&డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (ఏ.ఐ.ఓ.సి.డి) ద్వారా నిర్వహించబడుతున్న దేశవ్యాప్త సమ్మె

20-05-2026 బుధవారం నాడు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తో పాటు తెలంగాణ స్టేట్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్లు మెడికల్ షాపుల బంద్ ఒక రోజుకి పిలుపునిచ్చాయి.

## ముఖ్య డిమాండ్లు

ఆన్‌లైన్ మందుల విక్రయాలను నిలిపివేయాలి. జి.ఎస్.ఆర్.817 (తేదీ 28-08-2018) ను ఉపసంహరించుకోవాలి.కార్పొరేట్ సంస్థల భారీ తగ్గింపులు ఆపాలి.చిన్న మందుల షాపుల మనుగడ కోసం కార్పొరేట్లు ఇచ్చే భారీ డిస్కౌంట్లను అరికట్టాలని డిమాండ్.నకిలీ మందులను నివారించాలి.నాణ్యత లేని లేదా నకిలీ




మందుల వ్యాప్తిని అడ్డుకోవడానికి జి.ఎస్.ఆర్.220 తేదీ 26-03-2020 ను ఉపసంహరించుకోవాలి.?ముఖ్య గమనిక ఈ సమ్మె కారణంగా రోగులకు కలిగే ఇబ్బందులకు అసోసియేషన్ విచారం వ్యక్తం చేస్తుంది. ప్రజలు ఆ రోజు మందులు కొనుగోలు చేయాల్సి ఉంటే,ముందే సిద్ధం చేసుకోగలరు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉడుముల తిరుపతిరెడ్డి సెక్రటరీ కంభంపాటి రవి ట్రెజరర్ ఆరుట్ల లక్ష్మణాచారికొత్తగూడెం మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెమ్మసానిఅనిల్ సెక్రటరీ ఢిల్లీ వెంకటేశ్వర్లు ట్రెజరర్ ఆర్.కే.గోపాల్ పాల్వంచ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్మేదరమెట్ల శ్రీనివాసరావుసెక్రటరీ ఆరుట్ల లక్ష్మణాచారిట్రెజరర్ రాచకొండ భానుమూర్తిసుజాతనగర్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్తిరుపతి రెడ్డి సెక్రటరీగోపాల్ రావు ట్రెజరర్ రాధాకృష్ణభద్రాచలం మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్పరిమి సోమశేఖర్సెక్రెటరీ నాగేశ్వరరావుట్రెజరర్ మురళి మణుగూరు మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్నాగేశ్వరరావు సెక్రటరీ గుప్తా ట్రెజరర్ సత్యనారాయణఇల్లందు మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ట్రెజరర్జహీర్ అశ్వరావుపేట మెడికల్ అసోసియేషన్ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు సెక్రెటరీ లక్ష్మణరావు లు తెలిపారు.

# ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాస్.

**మహతి న్యూస్ ప్రతినిధి(బి.వి.ఎస్.ఎన్.మూర్తి)పాల్వంచ:**

పాల్వంచ లో ఒక్కరోజు మెడికల్ షాపుల బంద్ కు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ.రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు శనివారం స్థానిక జే పార్క్ హోటల్ నందు దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ



విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు.

?కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవడమే కాకుండా,దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచారి మాట్లాడుతూ మందుల దుకాణాల యజమానుల సమస్యలపై ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా బంద్‌లో భాగంగా పాల్వంచ లో కూడా దుకాణాలను బంద్ చేసి,విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు సన్మానించిన పిఈ టీ బి.గోపాలశీ

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.**

గత మార్చి 1న, హైదరాబాద్ బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన , అస్మిత ఖే లో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 72 మంది బాలికలు పాల్గొనగా, గద్వాల జిల్లా అలంపూర్ మండలం, కూడ వెల్లి గ్రామానికి చెందిన వ్యవసాయదారులైన బోయ రఘు రాముడు సుజాత ల కూతుర్లు అక్కా చెల్లెళ్ళు సుకీర్తి , జయశ్రీ మహిళల రోడ్డు స్పీడ్ 10 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలలో నారి శక్తిని ప్రదర్శించి, సు కీర్తి వెండి పథకం, జయశ్రీ కాంస్య పథకం సాధించినందుకు వారికి ఈ నెల 17న జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ట్రోఫీ, సర్టిఫికెట్, మెడల్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ, సైకిలింగ్ సర్టిఫికెట్స్ చాలా పవర్ఫుల్ అని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడలలో సంపాదించిన సర్టిఫికెట్స్ పై చదువుల కొరకు, ఉద్యోగాల



కొరకు స్పోర్ట్స్ కోటాలో ఉపయోగపడతాయని బి. గోపాలం తెలిపారు. జిల్లా సైకిలింగ్ అధ్యక్షుడు తాన్ సింగ్ సైకిల్ రైడర్స్ ను అభినందించారు.

# పోరిక దేవా నాయక్ ప్రథమ సంవత్సరీకానికి హాజరై నివాళులు అర్పించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు.





**ములుగు జిల్లా మే 17 న్యూస్**

ములుగు జిల్లా మదనపల్లి గ్రామంలో ఈరోజు కోరిక దేవా నాయక్ ప్రథమ సంవత్సరీకానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు భూక్య జ్యోతి కృష్ణ నాయక్, జాటోత్ విజయ లక్ష్మణ్ నాయక్, సుజాత పరశురాం నాయక్, కొర్ర భారతీ ధరమ్ సింగ్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, లావుడియా సరిత గణేష్,భూక్య లావణ్య చరణ్ సింగ్, శిరీష రాందాస్, రేణుక రాజన్న, మౌనిక రమేష్, యశోద రాజన్న, సునీత చరణ్ సింగ్, మమ్మీ ధరమ్ సింగ్, సౌజన్య రవి, సుమలత సునీల్, దీపిక రాజేష్, లత అనిల్, అమల నాగరాజు, గంగోత్రి విమల్,నగేష్, రజిత రాకేష్ రితేష్,రోహిత్, అఖిల రాహుల్ సింగ్, నాగార్జున,నందిత రాహుల్,పృథ్వి, శశి,పృథ్వి, సురేష్ మాజీ సర్పంచ్ రామ్ కుమార్ బాబు, సక్రు నాయక్, దేవేందర్ నాయక్, రవీందర్ నాయక్, ధరమ్ సింగ్, పోరిక రామన్న బ్యాంక్ మేనేజర్,రామ్ కుమార్, వేణు, ధర్మో నాయక్, బంధుమిత్రులు ముఖ్య నాయకులు ప్రథమ సంవత్సరీకానికి హాజరై నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చిన బంధుమిత్రులు.

# ఘనంగా రవికుమార్ జన్మదిన వేడుకలు

- రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు
- ప్రజాసేవకే నా జీవితం అంకితం
- శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్"

**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మే 17**

ప్రజాసేవ చేయడానికి నా జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు శేరిలింగంపల్లి బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా గోపనపల్లి లోని రంగనాథ స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు, ప్రజాసేవలో ప్రజలకు మరింత చెరువు గా ఉండి ప్రజల సమస్యలపై తన వానిని వినిపించాలని ఆకాంక్షించారు. గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.





అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేసే నాయకుడని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరువూరు ఆర్టీసీ జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనముగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అన్నవరం పుట్టినరోజు వేడుకలు

**మనమహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.18**

ఆర్టిసి జై భీమ్ అసోసియేషన్ జోనల్ గౌరవ అధ్యక్షులు ఏపీ టీటీడీ జోనల్ గౌరవ అధ్యక్షులు అన్నవరపు సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను ఘనముగా నిర్వహించిన జై భీమ్ అసోసియేషన్ సభ్యులు తిరువూరు డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు,కండక్టర్లు, మరియు కార్మికులు.ఈ సందర్భంగా కార్మికులు కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ తిరువూరు డిపో సెక్రటరీ శ్రీ ఏసుపాదం,కోశాధికారి జి.టి. ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో ఏపీ ఎస్ ఆర్ టి సి కార్మికులు హాజరై అన్నవరపు సత్యనారాయణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల ప్రేమాభిమానాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని, ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.



# టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు.

**సంగారెడ్డి, మే 17,మన మహతి న్యూస్ :**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా "విద్య విజయోత్సవం" వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు చెక్కు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అతిథులు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంగారెడ్డి జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.
నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులు :
కుమ్మరి మౌనిక -- జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్, కొండాపూర్ -- పదో తరగతిలో ద్వితీయ ర్యాంక్ (592/600)
నంపల్లి ధనలక్ష్మి -- జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్, కొండాపూర్ -- పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600)
పెద్దపట్నం ధరణి -- జడ్పిహెచ్ఎస్ యెద్దుమైలారం, కంది -- పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600)





ఎ. గాయత్రి -- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ -- ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000)
ఎం. అరవింద -- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ -- ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000)
బి. నిఖిత -- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ -- ఇంటర్మీడియట్‌లో ద్వితీయ ర్యాంక్ (991/1000)
కె. రుత్విక రెడ్డి -- జడ్పిహెచ్ఎస్ బీరంగూడ, అమీన్‌పూర్ -- జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి
ఎం. స్మితక -- జడ్పిహెచ్ఎస్ కానుకుంట, ఆర్‌సీ పురం -- వుషు క్రీడలో ముఖ్యమంత్రి కప్-2025 విజేత
వి. ప్రియాంక -- కస్తూర్బా బాలికల విద్యాలయం, పుల్కల్ -- జాతీయ స్థాయి ఆత్యా పాత్యా క్రీడాకారిణి
కమ్మరి పూజ -- కస్తూర్బా బాలికల విద్యాలయం, కొండాపూర్ -- ఇంటర్మీడియట్(ఎం పి హెచ్ డబ్ల్య లో ఫస్ట్ ర్యాంక్ (965/1000)
లక్ష్మి పద్మావతి -- తెలంగాణ మోడల్ పాఠశాల, వెలిమల -- ఇంటర్మీడియట్ ఎం ఈ సి విభాగంలో ప్రథమ స్థానం (912/1000)
అలాగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రత్యేకంగా అతిథుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు సంచాలకులు శంకర్, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు, మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యా సమన్వయ మండలి కార్యదర్శి లింబాజీ, బాలయ్య, తాజుద్దీన్, భీమగొండ, వెంకటస్వామి, సిద్ధారెడ్డి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడిబాటకు హాజరయ్యే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు ఇవ్వాలి

**• ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంటా!,నాన్ వెకేషన్ డిపార్ట్మెంటా! అధికారులు స్పష్టత ఇవ్వాలి : టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**



**మన మహతి న్యూస్ టేకులపల్లి**
తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా లేదా నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా అనే అనుమానం ఉపాధ్యాయుల్లో వ్యక్తం అవుతున్నందున వెంటనే దీనిపై తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు.వారు విలేకరులతో మాట్లాడుతూ! ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు పాఠశాలలకు సమ్మర్ వెకేషన్ ఇవ్వడం జరిగింది.అందువలన ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోకి వస్తున్నందున వీరికి వేరే డిపార్ట్మెంట్ లో పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే విధంగా 24 అదనపు సంపాదిత సెలవులు ఇవ్వరు.కానీ సమ్మర్ వెకేషన్ లో తెలంగాణ విద్యాశాఖ ఉపాధ్యాయులను బడిబాట పేరుతో విధులకు హాజరవ్వమని సర్క్యులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసం.విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా లేదా నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా అనే అవగాహన లేకపోవడం విచారకరం.దీనిపై రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.సమ్మర్ వెకేషన్ లో ఉపాధ్యాయులు వారి యొక్క వ్యక్తిగత అవసరాలకు టూర్లు,పనులు పెట్టుకొని ఉంటారు.కానీ ఈ విధంగా బడిబాట కార్యక్రమానికి హాజరవ్వాలని విద్యాశాఖ అధికారులు సర్క్యులర్ జారీ చేసి ఉపాధ్యాయులను ఇబ్బందుల గురి చేయడం సరైనది కాదని,బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులందరికీ సంపాదిత సెలవులు మంజూరి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి: కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా డిమాండ్.



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా గౌస్ పాషా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై అదనంగా మూడు రూపాయలు పెంచడం అత్యంత దుర్మార్గానికి నిదర్శనమన్నారు. ఈ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు."ఇప్పటికే ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న సామాన్యుడిపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ధరల భారాన్ని మోపింది. డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి." అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
పెరిగిన ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, నిరుపేద కుటుంబాలు బ్రతికే పరిస్థితి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఇలా ధరలు పెంచుకుంటూ పోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.
కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గౌస్ పాషా స్పష్టం చేశారు.

## ఏఎస్‌వో సురేష్ మృతి పట్ల సంతాపము వ్యక్తము చేసిన గిరిజన శాఖ ఈఈ టి మధుకర్.



**మన మహతి న్యూస్**
గిరిజన సంక్షేమ శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తము చేసిన ఐటిడిఎ భద్రాచలం గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్ . విధి నిర్వహణలో భద్రాచలం, ఉట్నూర్ ఏటూరునాగారం లో సురేష్ ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసేవారని కొనియాడారు.ఏఎస్‌వో సురేష్ అకాల మరణం బాధాకరమని పేర్కొంటూ, ఉద్యోగుల అకాల మరణాలు జరుగుతున్నా నేపథ్యములో ప్రభుత్వ విధుల్లో ఉన్న ఉద్యోగులందరికి గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం లు వర్తించేలా, సదరు ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకునేలా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ అలాగే సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపుతు అతనితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థించారు.

## మెడికల్ షాప్ల బంద్: మంత్రి వాకిటీ శ్రీహరి.కి వినతి పత్రం అందజేత.

**ఈ నెల 20న ఒకరోజు మెడికల్ షాపుల బంద్ పై**

**మన మహతీ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**



మక్తల్ మెడికల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరికి సహకరించాలని ఆయననివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆన్లైన్ నుంచి మందుల అమ్మకాలను రద్దు చేయాలని కోరుతూ జాతీయస్థాయి మెడికల్ షాప్ అసోసియేషన్కు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లా మెడికల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఖాజా మొయినుద్దీన్, టౌన్ సెక్రటరీ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## విద్యా వారోత్సవాలు విజయవంతం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మేయర్ మూడ్ గణేష్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
మే 11 నుంచి నిర్వహించిన విద్యా వారోత్సవాలు విజయవంతంగా ముగియడం పట్ల కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ సంతోషం వ్యక్తం చేశారు.జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో జరిగిన విద్యా విజయోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు లక్ష్యంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విద్యాశాఖను ముందంజలో ఉంచుతున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోని సదుపాయాలు,నాణ్యమైన విద్యను గుర్తించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.
ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు క్రీడల్లో రాణించిన విద్యార్థులను రూ.10 వేల నగదు బహుమతులతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్. శంభు ప్రసాద్, ఎస్. మాధవరావు, బి. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానం




**మన మహాతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**
వేసవి కాలం సందర్భంగా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని యాదవ్ నగర్ తిరుమలయ చెరువులో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో గంగపుత్ర సేన విజయ్ సాధించగా ఈ జట్టుకు ఆదివారం కావాలి హరి బాబు 10,000 నగదు, రెండో బహుమతిగా కోళ్ల సంధ్య వెంకటేష్ రన్నర్స్ వానరసేన టీంకు రూ.5000 నగదు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎప్సెట్ లో పేట విద్యార్థి షేర్ గురుచరణ్ రెడ్డి ప్రతిభ

**రాష్ట్రస్థాయిలో 82వ ర్యాంకు హర్షం ప్రకటించిన తపస్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గశీ మే 17 నారాయణపేట...**



ఈరోజు వెలువడిన ఎప్సెట్ లో నారాయణపేట జిల్లాకు చెందిన షేర్ గురుచరణ్ రెడ్డి 122 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 82వ ర్యాంకు సాధించడం జరిగింది. తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిషేర్ కృష్ణారెడ్డి ఉపాధ్యాయురాలు పారిజాత దంపతుల కుమారుడు గురు చరణ్ రెడ్డి సాధించిన ఉత్తమ ప్రతిభ పట్ల తపస్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ గుంపు బాలరాజ్ నర్సప్ప తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, అధ్యక్ష కార్యదర్శులు నరసింహ రవీందర్ జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్ జిల్లా బాధ్యులందరూ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు

# నరసాపురం లో ఉచిత మెగా వైద్య శిభిరం

నరసాపురం పట్టణంలోని టైలర్ హై స్కూల్ గ్రౌండ్ సమీపంలోని జై రాజేంద్ర లయన్స్ క్లబ్‌లో, నరసాపురానికి చెందిన జీవాజీ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో డా॥ సిరిపురపు యుధిష్టర్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ఘనంగా ప్రారంభించారు. క్యాంపు కు వచ్చిన రోగులకు నేరుగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలుగుదేశం పార్టీ నర్సాపురం ఇంచార్జి చేతులు మీదుగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ఉమ్మడి ప"గో జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ (చిన్న), మరియు నాగిడి రాంబాబు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# 'పెద్ది'.. ఆయన బయోపిక్ కాదు: క్లారిటీ ఇచ్చిన దర్శకుడు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. మల్లయోధుడు కోడి రామ్మూర్తి నాయుడి బయోపిక్‌గా ఇది రూపొందినట్టు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై దర్శకుడు క్లారిటీ ఇచ్చారు. రామ్మూర్తి బయోపిక్ కాదని స్పష్టం చేసిన ఆయన.. అసలు పెద్ది క్యారెక్టరైజేషన్‌కు స్ఫూర్తి ఎవరన్నదీ చెప్పారు.

"మా ఏరియాలో (తూర్పుగోదావరి జిల్లా) పెద్దిరాజు అనే వ్యక్తి ఉన్నాడు. తాపీ పని చేస్తూనే క్రికెట్, బాస్కెట్ బాల్ బాగా ఆడేవాడు. అతడిది పేద కుటుంబం. ఎవరైనా డబ్బు ఇస్తే వారి తరఫున ఆడేవాడు. అతడిని స్ఫూర్తిగా తీసుకుని, ఫిక్షన్ జోడించి 'పెద్ది' కథను రాశా. చరణ్ నటించిన 'రంగస్థలం' ఈస్ట్ గోదావరి బ్యాక్‌డ్రాప్‌లోనే వచ్చింది. అందుకే ఈ స్టోరీకి విజయనగరం నేపథ్యం తీసుకున్నా. పైగా నాకు ఆ యాస ఇష్టం. ఈ వాతావరణం కథకు పక్కాగా సరిపోతుంది. ఆ ప్రాంతంలో పుట్టిన కోడి రామ్మూర్తి గురించి ఇప్పటి వారికి పెద్దగా తెలియదు. ఫొటో రూపంలోనైనా ఆయన గురించి ఎంతో కొంత చెప్పాలనిపించింది. ఇందులో రామ్మూర్తి ప్రస్తావన వస్తుందంతే. ఆయనకు ఓ శిష్యుడిగా కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ నటించారు. శివన్నకు శిష్యుడిగా చరణ్ కనిపిస్తారు" అని తెలిపారు. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది' గురించి బుచ్చిబాబు పంచుకున్న మరికొన్ని విశేషాలివీ..

### 'ఉప్పెన' విడుదలకు ముందే 'పెద్ది' స్టోరీ

"కొవిడ్ టైమ్‌లో నా తొలి సినిమా 'ఉప్పెన'ను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలన్న చర్చ జరిగింది. ఏదైనా ఫర్వాలేదు అనుకున్నా. అదే సమయంలో సుకుమార్.. నా తదుపరి ప్రాజెక్టుల గురించి అడిగారు. అప్పుడే 'పెద్ది' పాయింట్ చెప్పా. చాలా కొత్తగా ఉంది.. వెంటనే దీనిపై వర్క్ చేయ్ అని అన్నారు. అలా 'ఉప్పెన' రిలీజ్ కన్నా ముందే పిఠాపురం దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్టోరీ రాశా"

### ఖుషి స్థానంలో జాన్వీ


"ఈ సినిమాలో హీరోయిన్‌గా ఖుషి కపూర్‌ని అనుకుని, ఆమెకు కథ చెప్పేందుకు వెళ్లాం. కానీ, ఆమెను చూశాక నా అభిప్రాయం మారింది. ఇందులోని పాత్రకు సరిపోదనిపించింది. ఇదే విషయాన్ని ఖుషి కపూర్ అక్క జాన్వీ కపూర్ చెప్పి, ఆమెను ఎంపిక చేశాం. ఒకరి కోసం వెళ్లి మరొకరిని ఎంపిక చేయడం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి (నవ్వుతూ)" అని అన్నారు.

# 'కాటాలన్' ట్రైలర్ గూస్ బంప్స్..
## ఏనుగు దంతాల మాఫియాపై వైల్డ్ యాక్షన్



మలయాళ నటుడు ఆంటోనీ వర్గీస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కాటాలన్'. ఇందులో కబీర్ దుహాన్ సింగ్, సునీల్, దుషార విజయన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'మార్కో' వంటి భారీ యాక్షన్ చిత్రాలను నిర్మించిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాల్ జార్జ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ మే20న తెలుగులోనూ విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. అడవి నేపథ్యంలో సాగే ఈ ట్రైలర్ మొదటి నుంచే ఆసక్తిని రేకెత్తిస్తూ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. అడవుల్లో జరుగుతున్న ఏనుగు దంతాల అక్రమ రవాణా అంశాన్ని ప్రధాన కథాంశంగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. ఏనుగుల వేట చుట్టూ అల్లుకున్న ఈ కథ అత్యంత ఉత్కంఠభరితమైన వైల్డ్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. అధికారం కోసం ఆరాటపడే శక్తులకు వ్యతిరేకంగా హీరో ఎలాంటి భయంకరమైన యుద్ధం చేశాడనేది మెయిన్ పాయింట్? అని ట్రైలర్ బట్టి అర్థమవుతుంది.

అలాగే రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చింది. ముఖ్యంగా ఈ ట్రైలర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం ఏమిటంటే.. యూట్యూబ్‌లో ట్రైలర్ చూస్తున్న సమయంలోనే సెట్టింగ్స్‌లోకి వెళ్లి ఆడియో ట్రాక్ మార్చుకునే సదుపాయం కల్పించారు. దీంతో మూడు రకాల సౌండ్ వేరియేషన్లలో ట్రైలర్‌ను ఆస్వాదించే అవకాశం ఉంది. ఇండియన్ సినిమాల్లో ఇలాంటి ఫీచర్ చాలా అరుదుగా కనిపించడంతో, ఇది ఒక వినూత్న ప్రయత్నంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



# బాలయ్య డబుల్ ట్రీట్!

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వీటిలో గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న సినిమా చిత్రీకరణ దశలో ఉండగా.. కొరటాల శివ రూపొందించనున్న సినిమా పూర్వ నిర్మాణ పనుల్లో ఉంది. ఇప్పుడీ రెండు ప్రాజెక్ట్‌ల నుంచి వరుస అప్‌డేట్లు బయటకు రానున్నట్లు తెలుస్తోంది. జూన్ 10న బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తన 111వ చిత్ర టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక మరోవైపు అదే రోజు కొరటాల సినిమాకి సంబంధించి చిత్రీకరణ విశేషాలతో పాటు కొత్త లుక్ బయటకొచ్చే అవకాశమున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీటికి సంబంధించి తెర వెనుక కసరత్తులు మొదలైనట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ రెండు సినిమాల నుంచి అధికారిక ప్రకటనలు వెలువడే అవకాశముంది.



# రాజస్థాన్‌లో 'వృషకర్మ'

నాగచైతన్య కథానాయకుడిగా 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్.బి నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్ష్ శ్రీవాస్తవ, జయరామ్, సత్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా రాజస్థాన్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. దీనికి సంబంధించిన వర్కింగ్ స్టిల్స్‌ను చిత్ర వర్గాలు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాయి. సినిమాకి ఆకర్షణగా నిలిచే కీలక ఎపిసోడ్స్‌ని ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించారని.. రాజభవనాలు, పురాతన శిల్పకళతో అలరారుతున్న అందమైన లొకేషన్లలో చిత్రీకరించిన ఈ సన్నివేశాలు వెండితెరపై ప్రేక్షకుల్ని కనువిందు చేయనున్నాయని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నామని స్పష్టత ఇచ్చారు. మైథలాజికల్ టచ్‌తో సాగే ఈ మిస్టికల్ హారర్ థ్రిల్లర్‌లో నిధి అన్వేషకుడిగా చైతన్య అలరించనున్నారు. ఈ సినిమాకి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: రాగుల్ డి.హెరియన్.

# అందుకే స్క్రిప్ట్ చదవను



నా జీవితంలో స్క్రిప్ట్ రాశాను కానీ, ఎప్పుడూ చదవలేదంటున్నారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తాను సినిమా స్క్రిప్ట్‌ని వినే విధానం గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. "నేను స్క్రిప్ట్ వింటాను. ఎందుకంటే నాకొక సమస్య ఉంది. దానిని చదవడం మొదలు పెట్టినప్పుడు మూడో లైన్ చదువుతుంటే నా మనసు అయిదవ లైన్ మీద ఉంటుంది. అందుకే రచయిత లేదా దర్శకుడి నుంచి ఆ స్క్రిప్ట్ వినడానికి ఇష్టపడతాను. అప్పుడు అతను ఎలాంటి సినిమా తీయాలని అనుకుంటున్నాడో చెబుతున్నప్పుడూ.. తన విజన్ ఏంటో నాకు తెలుస్తుంది. అలా కాకుండా నేను స్క్రిప్ట్ చదవడం ప్రారంభిస్తే ఆ సినిమాను ఎలా తీస్తానో అనే దానిపై నా దృష్టంతా మళ్లిపోతుంది. అందులోనూ మళ్లీ నా విజన్ దర్శకరచయితల విజన్‌కు భిన్నంగా ఉంటుంద"ని అన్నారు. 'బాఘీ', 'వీర్', 'దబాంగ్ 3' చిత్రాలలో ప్రధాన పాత్రల్లో నటించడంతోపాటు సల్మాన్ రచయితగానూ పనిచేశారు. సల్మాన్ 'మాతృభూమి' చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.




# స్పెషల్ సాంగ్‌తో నేను రెడీ..
## నర్గీస్ ఫక్రీ ఫస్ట్ లుక్ రిలీజ్

హవీష్ హీరోగా త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నేను రెడీ'. కోనేరు సత్యనారాయణ, నిఖిలా కోనేరు నిర్మిస్తున్నారు. హవీష్‌కు జంటగా కావ్య థాపర్ నటిస్తోంది. బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ కూడా ఈ చిత్రంలో మెరవబోతోందని శనివారం ప్రకటించారు. ఇందులో ఆమె ఓ స్పెషల్ సాంగ్ చేస్తోంది. ఇందుకు సంబంధించి నర్గీస్ ఫక్రీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. కలర్‌ఫుల్ సెట్స్‌లో రొమాంటిక్ ఫోజ్‌లో నర్గీస్ కనిపిస్తోంది. 'రాక్ స్టార్' మొదలు 'హౌజ్‌ఫుల్ 5' వరకు పలు బాలీవుడ్ చిత్రాల్లో గ్లామరస్ రోల్స్‌లో నటించిన ఆమె.. ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇక వచ్చేవారం ఈ మూవీ ఆడియో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, విటివి గణేష్, గోపరాజు రమణ, హరితేజ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# కేన్స్‌లో హ్యూమా సందడి

'టాక్సిక్'తో త్వరలో ప్రేక్షకుల్ని పలకరించడానికి సన్నద్ధమవుతోంది బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషీ. వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేసే ఈమె.. తాజాగా ప్రతిష్ఠాత్మక కేన్స్ చిత్రోత్సవాల్లో మెరిసింది. ఇటీవలే ఈ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లో వైభవంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. పలువురు భారతీయ సినీతారలు ఈ వేదికపై సందడి చేస్తుండగా.. హ్యూమా కూడా ఈ చిత్రోత్సవాల్లో అడుగుపెట్టి సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఈ వేడుకలో బనారసి చీర కట్టులో కనిపించి.. ఆకట్టుకునే అందంతో ప్రపంచ వేదికపై భారతీయ వారసత్వాన్ని చాటి చెప్పింది హ్యూమా.



Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com